తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యపేట | యాద్రాద్రి భువనగిరి

గురువారం 03 జులై 2025 | పేజీలు : 8



Follow :


# చినుకు పడితే చిత్తడే

## రోడ్లు ఇలా.. నడిచేదెలా

### వరి నాట్లు వేసి కాలనీ వాసులు నిరసన

**హుజూర్ నగర్, జూలై 2 (జనంసాక్షి):** పట్టణంలోని 5 వార్డ్ నాగమయ్య గుడికి వెళ్ళే దారి అంతా వర్షం వల్ల బురదమయంగా. మారడంతో బుధవారం కాలనీవాసులు బురదరోడ్లపై నాట్లు వేసి నిరసన తెలిపారు. గతంలో సిసి రోడ్డు వేయాలని స్తానిక ప్రజా ప్రతినిధులకు, మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికుల ఆరోపించారు. కొద్దిపాటి వర్షం వచ్చిన రోడ్ బురద మయంగా మారి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా స్కూల్ పిల్లలు, వృద్ధులు జారి పడి ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. మునిసిపల్ అధికారులు తక్షణమే సీసీరోడ్ వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు యరగాని శ్రీనివాస్ గౌడ్, చిలకరాజు లింగయ్య ,గంధం శ్రీనివాస్, అష్రఫ్ అలీ, ఆత్కూరి రంగారావు, కృష్ణారెడ్డి ,మీసాల సైదులు, శ్రీనివాస్ చారి ,శ్రీనివాస్ రెడ్డి ,రామారావు, బ్రహ్మచారి, ఉపేందర్ ,సర్దార్, ముసుకుల పాపిరెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

## కలెక్టర్ హనుమంతరావు

**రామన్నపేట, జూలై 2 (జనంసాక్షి):** ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం రామన్నపేట, ఉత్తటూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తటూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులు స్లాబ్ నిర్మాణాలు, రూఫ్ లేవల్, బేస్మెంట్ లెవెల్ వరకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ లబ్ధిదారులను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిర్ణీత సమయంలో ఇండ్ల నిర్మాణాలు





పూర్తిచేసిన లబ్ధిదారులను కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు దశలవారీగా బిల్లులు అందుతాయని, కాబట్టి లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. ఇందుకోసం గ్రామాల్లో పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లాల్ బహదూర్ ఎంపీడీవో యాకూబ్ నాయక్ ఎంపీ ఓ, హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి, ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశం

నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఉమ్మడి జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి మరియు ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా ఇంచార్జీ మంత్రి , రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మరియు మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నల్గొండ జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ,ఎంపీలు,ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,ఉమ్మడి జిల్లా అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.

జనంసాక్షి @ దేవరకొండ



# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** నాలుగు లేబర్ కోడ్ ల రద్దుతో పాటు ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణకై, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని,ప్రతి కార్మికుడికి కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని ఈ నెల 9న జరిగే అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో కార్మిక సంఘాల జేఏసీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఐఎఫ్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మా ది వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు పాల్గొని మాట్లాడుతూ స్వతంత్ర భారతంలో భారత కార్మిక వర్గం అనేక సమస్యలను ఇంకా ఎదుర్కొంటూనే ఉన్నారని అన్నారు.దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం 50 కోట్లపైగా ఉన్నారని,వీరికి ఉన్నటువంటి హక్కులను కేంద్ర ప్రభుత్వం కలారాస్తుందని అన్నారు.అగ్నిప్రమాద నివారణ చర్యలు చేపట్టకపోవడంతో పరిశ్రమలలో కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని, రాష్ట్రంలో 600కు పైగా ప్రమాదాలు జరిగిన చర్యలు లేవన్నారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని, పరిశ్రమలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని కోరారు. ఈ నెల 9న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి తదితరులు పాల్గొన్నారు.

## బాధితులు నిర్భయంగా పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసే

# అనువైన పరిస్థితులు కల్పించాలి

### రూరల్ ఏసీపి కార్యాలయం,పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం రూరల్, జూలై 02 (జనంసాక్షి)** ఖమ్మం రూరల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నూతన కార్యాలయం మరియు ఆధునీకరించిన ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డితో కలిసి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ప్రారంభించారు. బాధితులు నిర్భయంగా పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసే అనువైన పరిస్థితులు కల్పించేలా అధునాతన వసతులు కల్పించారు. పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అడిషనల్ డిసిపి ప్రసాద్ రావు, ఏసీపిలు



తిరుపతి రెడ్డి, రమణమూర్తి పాల్గొన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.

## మలబార్ గోల్డ్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వ మద్దతును ఉపసంహరించుకోవాలి

### జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి



**రామన్నపేట, జులై 2 (జనంసాక్షి):** మలబార్ గోల్డ్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వ మద్దతును ఉపసంహరించుకోవాలని జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరరాచారి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో మలబార్ గోల్డ్ కార్పొరేట్ సంస్థ సుమారు రూ"700 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న కర్మాగారం రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబోతుండడాన్ని జిల్లా స్వర్ణకార సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని, చేతి వృత్తులకు చేయూతను అందించవలసిన ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉంటూ తరతరాలుగా కులవృత్తులను నమ్ముకున్న స్వర్ణకారుల బ్రతుకులను చిన్నాభిన్నం చేసే ఇలాంటి నిర్ణయాల వల్ల మా స్వర్ణకార వృత్తిదారులు ఇంకా పనులు కోల్పోయే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ జ్యూవెలరీ వ్యవస్థకు అందించదలచుకున్న మద్దతును ఉపసంహరించుకొని స్వర్ణకార వృత్తిదారులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీరామోజు నరసింహాచారి,చోల్లేటి చంద్రశేఖర్ చారి, మారోజు రాఘవాచారి, శుభకోటి శశి కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## పాల సంఘం చైర్మన్ బండ దామోదర్ రెడ్డి ఏకగ్రీవం

**రామన్నపేట, జులై 2 (జనంసాక్షి):** మండలంలోని జనంపల్లి పాల సంఘం చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బండ దామోదర్ రెడ్డి ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన డైరెక్టర్లుగా మేడబోయిన కృష్ణ యాదవ్, బండ పులేందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన చైర్మన్ గా ఎన్నికైన బండ దామోదర్ రెడ్డి నీ మరియు నూతన డైరెక్టర్ లను కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు గోగు పద్మ వెంకటేశ్వర్లు యాదవ్, అక్కినపల్లి నాగేష్, బట్టు నరసింహ యాదవ్, గోగు మాధవి శ్రీశైలం యాదవ్, పోషబోయిన చిన్న నరసింహ యాదవ్, చొప్పరి మల్లేష్ యాదవ్, ఏరా బోయిన యాదయ్య యాదవ్ పాల సెంటర్ కార్యదర్శి పున్న ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సుధా బ్యాంక్ రుణమేళాను సద్వినియోగం చేసుకోవాలి

### సుధా బ్యాంక్ ఎండీ పెద్దిరెడ్డి గణేష్




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సుధా బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రుణమేళాను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుధా బ్యాంక్ ఎండీ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంకు వద్ద నిర్వహిస్తున్న రుణమేళాలో పాల్గొని మాట్లాడారు.సుధా బ్యాంక్ ఆధ్వర్యంలో 16 రకాల రుణాలను అందిస్తున్నట్లు చెప్పారు. ఈ రుణమేళాలో వివిధ రకాల రుణాలను సులభంగా పొందేందుకు బ్యాంకు మేనేజర్, సిబ్బందిని కలిస్తే వారి అవసరాల మేరకు కాలయాపన చేయకుండా రుణాలను మంజూరు చేస్తారని తెలిపారు.రుణాల కోసం వివిధ బ్యాంకులకు వెళితే అప్లికేషన్ తీసుకొని పలు రకాల కారణాలతో నెలల తరబడి తిప్పుతున్న సందర్భంలో స్థానికంగా ఉన్న సుధా బ్యాంక్ ప్రజల అవసరాలను తీర్చేందుకు ప్రజలతో సత్సంబంధాలు ఉండటంతో వారంలో రుణాలు మంజూరు చేస్తామన్నారు. అత్యవసరమైతే రెండు మూడు రోజుల్లో కూడా రుణాల మంజూరుకు సహకరిస్తామన్నారు. ఇంటి మరమ్మత్తులకు, విస్తరణకు, చిరు వ్యాపారాలకు, దుకాణదారులకు, చేతి పనివృత్తిదారులకు 12 శాతం వడ్డీతో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఈ రుణామేళాను సద్వినియోగం చేసుకొని ప్రజలు, ఖాతాదారులు వారి అభివృద్ధితో పాటు బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ పఠాని సైదులు, ఫీల్డ్ ఆఫీసర్ మేకల కేశవులు, సిబ్బంది మారినేని నవీన్, ప్రజలు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగ జీవితం ఒక దశలో ముగుస్తుంది

### ఏసీపీ మధుసూదన్ రెడ్డి



**చౌటుప్పల్, జూలై 2(జనంసాక్షి ):** ప్రతి ఉద్యోగ జీవితం ఒక దశలో ముగుస్తుందని చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎస్సై యాదవ్ రెడ్డి ఉద్యోగ విరమణ సభను పట్టణ కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. పూలమాలలు,శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధుల్లో యాదవ్ రెడ్డి చూపిన నిష్ఠా, క్రమశిక్షణ ఎంతో ఆదర్శనీయమైనదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ మన్మధ కుమార్, రూరల్ సీఐ రాములు, ఎస్సైలు యాదగిరి, నర్సిరెడ్డి, రామన్నపేట, నారాయణపురం ఎస్సైలు మల్లయ్య, జగన్ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి కంపెనీ ప్రమాదంపై ప్రధానిది మొసలి కన్నీరు

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య




**భువనగిరి టౌన్, జులై 2( జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో సిగాచి కంపెనీ ప్రమాదంలో మృతి చెందిన వారికి రెండు లక్షల నష్టపరిహారం ప్రకటించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొసలి కన్నీరు కారుస్తున్నారని దేశంలో అనేక సంఘటనలు జరిగితే పట్టించుకోని ప్రధాని సిగాచీ కంపెనీ ప్రమాదంపై స్పందించడం తెలంగాణ రాష్ట్ర రాజకీయ ప్రయోజనం కోసమేనని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్ లో మీడియాతో మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాల కారణంగానే నేడు సిగాచి కంపెనీ బాధితులకు భరోసా లేకుండా పోయిందన్నారు. యాజమాన్యాలకు కొమ్ము కాస్తూ చట్టాలను రద్దుచేసి రెండు లక్షల నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. బలమైన కార్మిక చట్టాలన్నింటినీ రద్దుచేసి కార్మికులకు భద్రత లేకుండా చేశారన్నారు. ఈ ప్రమాదంలో 46 మంది శవాలు మాత్రమే దొరికాయని ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ కంపెనీ ఎండి ఇప్పటివరకు స్పందించకపోవడం సరికాదన్నారు. సంఘటన జరిగిన తర్వాత రాష్ట్ర మంత్రులు, సీఎం సంఘటన స్థలాన్ని పరిశీలించి కోటి రూపాయల ఆర్థిక సాయం యాజమాన్యం మాత్రమే చెల్లిస్తుందని చెప్పటం హాస్యాస్పదమన్నారు.ఇప్పకైనా వెంటనే ప్రభుత్వం చనిపోయిన కార్మికులకు కోటి రూపాయలు, గాయపడి పనిచేయని వారికి యాబై లక్షలు తక్షణం చెల్లించి యాజమాన్యం నుండి ప్రభుత్వం వసూలు చేసుకోవాలని అన్నారు. కార్మికుల భద్రత విషయంలో బాధ్యత రైతంగా ఉన్న కంపెనీ ఎండిని తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ప్రతిరోజు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగేది ఏముందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉన్నాయని బ్యారేజీలలో నిండుగా నీరు ఉంటే పెద్ద ఎత్తున ప్రమాదాలు జరుగునని అన్నారు.

నీరులేక పోవడం వల్లనే ప్రమాదాలు తప్పినాయి అన్నారు. ప్రాజెక్టులు నాసిరకంగా నిర్మించి ప్రజల సొమ్మును బుగ్గిపాలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా తక్కువ ఖర్చుతో పూర్తయ్యే అనేక ప్రాజెక్టులు ఉన్నాయని వాటిని పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు సాగు తాగునీరు అందించాలని అన్నారు. దేనికి పనికిరాని మూసి నీటిని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదు కాలువల ద్వారా వినియోగిస్తూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. మూసీ నది నీటిని శుద్ధి చేయాలని అన్నారు. ఇప్పటికైనా ప్రత్యామ్నాయంగా గోదావరి, కృష్ణ జలాలు అందించాలని సూచించారు. బస్వాపురం ప్రాజెక్టు తక్షణం నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని, గంధమల్ల ప్రాజెక్టులను పనులు వేగవంతం చేయాలని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కూడా నిధులు కేటాయించి పూర్తిచేసి లిఫ్ట్ ద్వారా నారాయణపూర్, చౌటుప్పల్ వంటి మండలాలకు కృష్ణా జలాలు అందేలా ప్రభుత్వము బాధ్యత తీసుకోవాలని వీరయ్య డిమాండ్ చేశారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జల్లెల పెంటయ్య పాల్గొన్నారు.

### సమ సమాజ స్వాప్నికుడు

# సామాజిక విప్లవకారుడు

## పట్టువదలని ప్రజాసేవకుడు ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, జూలై 2 (జనంసాక్షి):**

**ఎంత ఎదిగినా ఒదిగే తత్వం, క్రమశిక్షణలో ఆణిముత్యం, రాజకీయాలు అజాతశత్రుత్వం, శిఖర సమానం మీ వ్యక్తిత్వం ప్రజలందరూ మెచ్చిన ప్రజాసేవ స్వాప్నికూడా కోట్లు ఆర్జించే అవకాశం ఉన్న ధన వ్యామోహం లేదు సిరిసంపదల విలువ తెలిసినా కూడపెట్టాలన్న ఆశ లేదు కీర్తి ప్రతిష్టలు వెంటాడుతున్నా అందిపుచ్చుకోవాలన్న జిజ్ఞాస లేదు అత్యున్నత పదవులు అందుబాటులో ఉన్నా పదవీకాంక్ష లేదు ఉన్న ధనమంతా ఇచ్చేసే దానగుణం విజ్ఞానంపై తరగని అనురాగం చరిత్ర సృష్టిస్తున్నా చరితకందని సౌశీల్యం ప్రజలు బాగుపడాలన్న అపారమైన ప్రేమ వేలాదిమంది జరుపుకునే మీ జన్మదిన వేడుక మీకు ఒక నామమాత్రపు వేడుక ఎందరుంటారు ఇలా కోటికొక్కరైన మీలా మాటలో మానవత్వం నడకలో గంభీరం ఆధరణలో అనురాగం పేరులో అభిమానం మీ నవ్వులో స్నేహభావం నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న దేవరకొండ నియోజకవర్గ గిరిజన ముద్దుబిడ్డ రైతు బాంధవుడు ప్రజలందరూ అభిమానంగా ఆరాధించే ప్రజానేత దేవరకొండ గౌరవ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ జన్మదిన సందర్భంగా జనంసాక్షితో ప్రత్యేక కథనం**

అభివృద్ధికి సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తామని పెండింగ్ ప్రాజెక్టులు తొందరగా పూర్తి చేసి యువకులకు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి ఆరు గ్యారెంటీలతోపాటు అర్హులందరికీ కాంగ్రెస్ పథకాలు అమలు చేసి ప్రజలందరి సమస్యలు పరిష్కరిస్తానని ఎన్నికల బరిలో దిగి దేవరకొండ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా నేనావత్ బాలు నాయక్ అఖండ మెజారిటీతో ఎన్నికయ్యారు. జడ్పీటీసీగా ప్రారంభమైన తన రాజకీయ జీవితం ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా ప్రస్తుతం మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గిరిజన కోటాలో బాలు నాయక్ మంత్రి పదవి వచ్చే అవకాశం ఉందని జోరుగా చర్చ జరుగుతోంది. సీఎల్పీ సమావేశంలో ఇప్పటికే ఒకరిద్దరి పేర్లు కూడా మంత్రి పదవులకు ప్రపోజల్ చేసి అధిష్టానానికి పంపినట్టు అంతర్గత సమాచారం. నేనావత్ బాలు నాయక్ విద్యార్థి దశ నుండే కాంగ్రెస్ పార్టీపై అభిమానం పెంచుకొని కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం అయిన ఎన్ఎస్ యుఐలో చురుకుగా పని చేశారు. తన రాజకీయ ప్రస్థానం ఎంపిటిసిగా ప్రారంభించి పోటీ చేసిన మొదటిసారి ఎంపిటిసి ఎన్నికల్లో ఓడిపోయారు. ఓడిపోయిన బాధ పడకుండా మొక్కవోని దీక్షతో కాంగ్రెస్ జెండా పట్టుకొని అంచలంచెలుగా ఎదుగుతూ జడ్పిటిసిగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా, జడ్పీ చైర్మన్ గా, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాక్షేత్రంలో ప్రజలకు తమ విలువైన సేవలు ప్రజలకు అందిస్తున్నారు. దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలు నాయక్ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వెన్నంటే ఉంటూ కార్యకర్తలకు మనో ధైర్యాన్ని కల్పిస్తూ కార్యకర్తలు పిలిస్తే పలికే బలమైన నేతగా బాలు నాయక్ ఎదిగారు. అభివృద్ధిలో రాజీ లేకుండా దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారు. బాలు నాయక్ మాటిస్తే తప్పని నాయకుడిగా ప్రజలందరూ ఆరాధిస్తారు. పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే బాలు నాయక్ సమర్థవంతుడు, అభివృద్ధి చేసే సత్తాగల నాయకుడని ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం కీర్తిస్తుంటారు. బలమైన రాజకీయ నేతగా ఎదిగిన ఎమ్మెల్యే బాలు నాయక్ గిరిజన ప్రాంతమైన దేవరకొండలో పెండింగ్ ప్రాజెక్టులైన నక్కల గండి, ఎస్ఎల్బీసీ, పెండ్లిపాకల రిజర్వాయర్ లు పూర్తి చేయాలని మొక్కవోని దీక్షతో ఉన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి అయితే సాగు త్రాగునీరుకు ఇబ్బందులు ఉండవని దీంతో నల్లగొండ జిల్లా నీటి సమస్య తీరుతుందని దేవరకొండ నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందని బాలు నాయక్ ఆశాభావం. దేవరకొండ నియోజకవర్గంలో పారిశ్రామికంగా, విద్య, వైద్య, ఆరోగ్య పరంగా, నియోజకవర్గం అభివృద్ధి చేయాలని పారిశ్రామికంగా పలు కంపెనీలు వస్తే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉంటాయని తద్వారా దేవరకొండ నియోజకవర్గం మోడల్ సిటీగా అభివృద్ధి చెందుతుందని నిరంతరం శ్రమిస్తున్నారు. రంగాలలో సమర్థవంతుడైన సీనియర్ రాజకీయ నాయకుడు ప్రజలందరూ ఆరాధించే ఆత్మీయ నేత ఎమ్మెల్యే బాలు నాయక్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రజా క్షేత్రంలో వారి విలువైన సేవలు ప్రజలకు అందిస్తూ రాజకీయాల్లో వారు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఎమ్మెల్యే బాలు నాయక్ కి సమస్త ప్రజలందరి తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.



## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

చౌటుప్పల్, జూలై 2(జనం సాక్షి ):
ఈనెల 7వ తేదీన జరగబోయే ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ప్రతి పల్లెల్లో పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి అన్నారు మండల పరిధిలోని పంతంగి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్‌లను జనాభా ప్రాతిపదికన పంచాలని నిరంతరం ఉద్యమిస్తున్నారన్నారు. వారి పోరాట ఫలితంగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత వచ్చిందని, ఇది కోట్లాది మాదిగలతో పాటు ఉపకులాల జీవితాల్లో వెలుగులు నింపే మార్గాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ సాధన, పెన్షన్ పెంపు, పీడిత కులాల హక్కుల సాధన పోరాటాల్లో కూడా మంద కృష్ణ మాదిగ నాయకత్వం ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ వెంకట్, బోయ సంపత్, బోయ అరవింద్, తూర్పింటి వంశీ, బోయ వంశీ, అఖిల్, ప్రకాష్, బోయ సృజన్, ఆకాష్, బర్కం అభిలాష్, బర్రె సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి..



**తుంగతుర్తి, జులై 2,(జనం సాక్షి):**
విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రావుల పెళ్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బండ గొర్ల కృష్ణయ్య కు చెందిన గేదె పంట పొలాల్లో మేతమేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైరు తాగడంతో విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. మరణించిన గేదె విలువ 50 వేలు పైగా ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నాడు.



# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెడతాం

## మున్సిపల్ కమీషనర్ సంపత్కుమార్

**కల్లూరు జూలై 02 (జనంసాక్షి)**
కల్లూరు మున్సిపాలిటి పరిధిలోని గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తామని మున్సిపల్ కమీషనర్ ఎ సంపత్కుమార్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటిలోని కల్లూరు, తూర్పులోకవరం, పడమర లోకవరం, కిష్టయ్యబంజర, పుల్లయ్య బంజర, కప్పలబంధం, హనుమాతండా, వాచ్యానాయక్ తండా గ్రామాలను కలిపి 20 వార్డులుగా విభజించడం జరిగిందన్నారు. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదలయిందన్నారు. గురువారం నుంచి రికార్డు పరంగా వుంటుందన్నారు. ఆయా గ్రామాలలో పారిశుధ్య కార్మికులు కల్లూరు మున్సిపల్ పరిధిలోకి వచ్చారని వారంతా కల్లూరు కేంద్రంగా విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. 8 ట్రాక్టర్లు, 2 ఆటోల ద్వారా 47 మంది కార్మికుల ద్వారా డంపింగ్ యార్డుకు చెత్తను తరలించడం, డ్రైనేజ్లలో పూడిక తీత, నీటి నిలువలు లేకుండా దోమల మందు, ఫాగింగ్ చేయించడం తదితర పారిశుధ్య పనులు చేపించడం జరుగుతుందన్నారు. ఖాళీ స్థలాలు ఉన్న వారికి నోటీసులు పంపుతున్నామని, ఆ స్థలంలో చెత్తా చెదారం, పిచ్చిమొక్కలు లేకుండా చూడాలన్నారు. చిరు వ్యాపారులు ఫుట్పాత్ మీదక్కు వచ్చి ట్రాఫిక్కు అంతరాయం కల్గించపద్దన్నారు. కార్యక్రమంలో ఈఓ నందిశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### పామాయిల్ రైతులను

# మాయ చేస్తున్న ప్రభుత్వాలు

**పాలేరు జులై (2) జనంసాక్షి ..**
పామాయిల్ రైతులను మాయ మాటలతో ఆదుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచింది టన్ను ధర 21000వేలు వస్తున్నది ఇదంత మాచలవే అని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రగల్భాలు పలికారు ఎకరానికి 50000వేల సబ్సిడీ ఇస్తున్నా మని చెప్పటం విడ్డూరం ఎకరానికి 4200 మొక్క సబ్సిడి ప్రభుత్వాలు. ఇచ్చేది స్టేజీల మీద మాత్రం కలెక్టర్ కు ఒక్కసారే నెలకు జీతం పామాయిల్ రైతుకు నెలకు రెండు సార్లు ఎకరానికి రెండున్నర లక్షలు. వస్తున్నాయని. రైతులను ఊదర కొట్టుడు ఇప్పుదు దిగుమతి సుంకం తగ్గి ఇరువై ఒక్క వేళనుంచి పదిహేడు వేలకు పడిపోతే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు లేవు కనీసం ఆవుసే ఎత్తక పోవడం గమనార్హం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి రైతులకోసం కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడింది. కానీ మన మంత్రులు మాత్రం ఆపేరే ఎత్తటం లేదు. ధర పెరిగితే రాష్ట్ర ప్రభుత్వం గొప్ప ధర ఎక్కువ తక్కువలు లేకుండా అన్నిపంటల మాదిరిగానే నీకరమైన ధర కోసం కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడాలి అధిచేయ లేనప్పుడు రైతులను ఆ రొంపి లోకి దింప వద్దు ధరవస్తే మాగొప్ప మేము మాట్లాడడం వలననే వచ్చిందని లేకపోతే నేమో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయమన్ని రాజకీయాలు చేస్తున్నారు. అని రైతులు ఇబ్బందులు పదుతూవున్నారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల



ఎన్నికల అప్పుడు దిగుమతి సుంకం తగ్గించి ఎన్నికలు లేనప్పుడు పెంచట రైతులను ఇబ్బంది పెట్టడం ఏంటని రైతులు వాపోతున్నారు కేంద్ర ప్రభుత్వం కూడా ఒక ధర నిర్ణయించాలి. కనీసం ఇరువైవేలకు తగ్గకుండా వుంటేనే రైతులకు గిట్టుబాటు అవుతున్నదని కోరుకుంటున్నారు. రాష్ట్ర నుండి పదిహేడు మంది పార్లమెంటు సభ్యులు వుంది కూడా ఏనాడు పార్లమెంటు లో ప్రస్తావించక పోవడం. శోచనీయమని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పార్లమెంటులో కనీస మద్దతు ధర కోసం మాట్లాడుతారని రైతులు కోరుతున్నారు.



## డిగ్రీ ఫలితాలలో మాతృశ్రీ కళాశాల ప్రతిభ

చౌటుప్పల్, జూలై 2(జనం సాక్షి ):
మహాత్మా గాంధీ యూనివర్సిటీ బుధవారం ప్రకటించిన డిగ్రీ 2వ, 4వ, 6వ సెమిస్టర్ ఫలితాలలో పట్టణ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఫలితాలలో బిఎస్సి (ఎంపీసీఎస్ ) ద్వితీయ సంవత్సరం చదువుతున్న బొమ్మకంటి శ్రావణి 10/10 జీపీఏ సాధించగా, మరో 25 మంది విద్యార్థులు 9.0 జిపిఏ సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రణాళికాబద్ధంగా చదువుకోవడం, క్రమశిక్షణతో ముందుకు సాగడం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర హోటల్ ను ప్రారంభించిన జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ

భువనగిరి టౌన్, జూలై 2( జనం సాక్షి)
భువనగిరి పట్టణ%శీ% లోని స్థానిక జగదేవ్ పూర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన రాఘవేంద్ర హోటల్ ను జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ ముఖ్య అతిధి గా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యమైన టిఫిన్ మరియు భోజనం ప్రజలకు ఇవ్వాలని తెలిపారు.భువనగిరి పట్టణ%శీ% లో ఇలాంటి పెద్ద పెద్ద హోటల్ రావడం చాల సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోటల్ యజమాని శ్రీనివాస్ శెట్టి,సుభాష్ శెట్టి,అశోక్ శెట్టి, సంపత్ రెడ్డి,రాఘవేంద్ర శెట్టి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ్ రెడ్డి, సద్ది వెంకట్ రెడ్డి, గండేశ్వర్, మాయ దశరథ్, చందా మహేందర్,జగన్, ఇమ్రాన్, మధు,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## హామీలు అమలు తో పాటు పెండింగ్ బిల్లులు చెల్లించాలి : టిఎస్‌యుటిఎఫ్

పెనుబల్లి, జులై 2 (జనంసాక్షి)
రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, పెండింగ్ బిల్లులను ,డిఏ లను విడుదల చేయాలని, పదోన్నతులు చేపట్టాలని టి ఎస్ యు టి యుఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లినాగేశ్వరరావు,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, బుదవారం వి ఎం బంజర్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ పెనుబల్లి మండల శాఖ అధ్యక్షులు జి వీరస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పారుపల్లి నాగేశ్వరావు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని హామీలు నీటి మూటలుగానే మిగిలాయని విమర్శించారు,"కజీబీవీ, యుఆర్ఎస్,ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సమ్మెకాలపు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు, గురుకుల పని వేళలు శాస్త్రీయంగా నిర్ణయించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అనుకూలంగా మార్చాలని కోరారు, నూతన



పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు, 50 పైబడి విద్యార్థులు ఉన్నచోట తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం ఇదేవిధంగా ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తే ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచుటకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున కృషిచేయాలని, బాధ్యతగా పనిచేసి విద్యా రంగాన్ని కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు, జిల్లాలో పూర్వ ప్రాథమిక తరగతు లను ప్రారంభించాలని, కుటుంబ సర్వే పైకం చెల్లిం చాలని డిమాండ్ చేశారు,ఈ సమావేశం లో జిల్లా కార్యదర్శి వివి రామారావు, మండల ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షు లు కె .రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి

**○స్కాలర్ షిప్,ఫీజురియంబర్స్ మెంట్ మా హక్కు బిక్ష కాదు**

**○పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చందర్ రావు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి**

కోదాడ, జులై 2(జనంసాక్షి):
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న నేటికి పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. చందర్ రావు, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి అన్నారు. బుధవారం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థులకు న్యాయం చేస్తానని చెప్పి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేస్తామని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి నేటికీ 18 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు రావాల్సిన 7200 కోట్ల రూపాయలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహించడం అంటే పేద విద్యార్థుల పట్ల ఏ విధమైన ప్రేమ ఉందో అర్థం అవుతుందని వారన్నారు. విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల




చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ ఎత్తివేయాలని కుట్రలో భాగంగానే ఈ విధంగా చేస్తున్నారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. విద్యార్థులకు రావాల్సి నటువంటి ఫీజు రియంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించుతామని హెచ్చరించారు. గత నెలలో అందాల పోటీలకు 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్వహించాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. విద్యార్థులకు ఫీజులు ఇవ్వలేని ప్రభుత్వం అందాల పోటీలకు ఏ విధంగా ఖర్చు పెట్టిందని ప్రశ్నించారు. విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు, డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖి, డివిజన్ నాయకులు ఉమేష్, పరమేష్, అలేఖ్య, సంధ్య, రమ్య, సాహితి, సులోచన, మంజుల, తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మూసి వేసే దిశగా బడ్జెట్ కాలేజీలు

**హైదరాబాదు వంటి నగరాలకే డిగ్రీ పరిమితం..**

**చిన్న పట్టణాలలో మూసివేసిన డిగ్రీ కాలేజీలు..**

**డిగ్రీ కాలేజీల పై కార్పొరేట్ పాగా..**

**బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం..**

**"పేదరికంలో పుట్టడం తప్పు కాదు! పేదరికంలో మరణించడమే అతిపెద్ద తప్పు! ఆ పేదరికం జయించాలంటే ఏకైక ఆయుధం విద్య".**

కోదాడ, జులై 2 (జనంసాక్షి):
అలాంటి విద్య నేడు సమాజంలో బడుగు, బలహీన వర్గాలకు అందకుండా పోతుంది.
గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అనే పథకం తీసుకొచ్చి ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులందరూ ఉచితంగా చదివే అవకాశం కల్పించారు. డిగ్రీ, పీజీ ,ఇంజనీరింగ్, ఫార్మసీ, వైద్య కోర్సులలో విద్యార్థులు ఈ పథకాన్ని ఉపయోగించుకొని ఉన్నత విద్యను చదివారు.
పలువురు ప్రభుత్వ ఉద్యోగులుగా, ప్రైవేట్ రంగాలలోనూ గొప్ప స్థానంలో స్థిరపడ్డారు. కానీ నేడు ఫీజు రియంబర్స్మెంట్ పథకంపై నీలి నీడలు అలుముకున్నాయి.

**ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి:**
ఫీజు రియంబర్స్ మెంట్ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని పలు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వ పాలసీ ఏమిటో అర్థం కాకుండా ఉంది. ప్రభుత్వ కాలేజీలను బలోపేతం చేయుటకు ఫీజు రియంబర్స్మెంట్ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యంగా ఉందని అనిపిస్తుంది. ఈ ఏడాది వరకు 8000 వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. వాటిని ఎప్పుడు విడుదల చేస్తుందో అర్థం కాని దుస్థితి.

**చిన్న పట్టణాల్లో మూసివేసిన కాలేజీలు:**
ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనలేక కాలేజీలను మూసి వేస్తున్నారు. ఇవి ఎక్కువగా చిన్న పట్టణాలలోని నిరుద్యోగులు ఏర్పాటు చేసుకున్న కాలేజీలు. అవి ఇప్పుడు కనుమరుగవుతున్నాయి.

**పులి మీద స్వారీ చేస్తున్నట్లే:**
పులి మీద స్వారీ చేస్తున్నట్లే ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాల జీవితం అనిపిస్తుంది. ఫీజు రియంబర్స్మెంట్ ను నమ్ముకుని లక్షల రూపాయలలో అప్పుచేసి కాలేజీలు



నడిపిస్తున్నారు .. ఇప్పటివరకు రాకపోవడంతో అధిక వడ్డీలు కట్టలేక, విద్యార్థుల నుండి వసూలు చేయలేక నరకయాతన పడుతున్నారు.
డిగ్రీ వ్యవస్థలో కార్పొరేట్ ఛాయలు:
ఇప్పటికే స్కూలు, ఇంటర్మీడియట్ స్థాయిలో కార్పొరేట్ విద్యా వ్యవస్థలు చొరబడి భారీ ఎత్తున ఫీజులు పెంచారు అది ఇప్పుడు సామాన్యుడికి అందని ద్రాక్షగా మారింది. ఇప్పుడు డిగ్రీ విద్యా వ్యవస్థ పై కార్పొరేట్ విద్యాసంస్థలు పాగా వేసి ముందుగానే విద్యార్థుల నుండి ఫీజు వసూలు చేస్తున్నాయి.
గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిన స్కీము! ఇప్పుడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. కానీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధి లేకపోవడం విచారకరం. ఇప్పటికైనా ప్రభుత్వం బకాయిలు విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలి.

# మున్సిపల్ కార్మికులకు విద్యుత్ సిబ్బందికి రైన్ కోట్లు పంపిణీ

**కల్లూరు జూలై 02 (జనంసాక్షి)**
కల్లూరు మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన పొట్రు లక్ష్మయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత బిఆర్ఎస్ యువ నాయకులు పొట్రు ప్రవీణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని చారిటబుల్ ట్రస్ట్ నిర్వాకులు పోట్రు కిరణ్ , మిత్ర బృందం ఆధ్వర్యంలో కల్లూరు మున్సిపాలిటీ కార్మికులకు , విద్యుత్ శాఖ సిబ్బందికి, ఆరోగ్యశాఖ 108 ,సిబ్బందికి సుమారు 50 వేల రూపాయల విలువ కలిగిన రైన్ కోట్లు బుధవారం పంపిణీ చేశారు.అదేవిధంగా కల్లూరు లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు ప్లేట్లు వాటర్ బాటిళ్లు, పలకలు పంపిణీ చేసి చిన్నారుల మధ్య పోట్రు లక్ష్మయ్య. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పోట్రు ప్రవీణ్ జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు పొట్రు ప్రవీణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ కార్మికులు విద్యుత్ శాఖ సిబ్బంది కష్టాన్ని గుర్తించి తమకు రైన్ కోట్స్ పంపిణీ చేసినందుకు గాను పొట్రు ప్రవీణ్ కి కృతజ్ఞత లు తెలియజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ట్రస్ట్ నిర్వాహకులు పోట్రూ కిరణ్, గద్దె నరేష్ మిత్ర బృందం బిఆర్ఎస్ నాయకు లు కాటేపల్లి రజిని కాంత్, కొరకొప్పు ప్రసాద్ ఏనుగుల అంజి, కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఖమ్మం పాటి రమేష్ మల్లాది బసవయ్య మేకల హను మంతరావు బండరుపల్లి నాగేశ్వరావు బాలకృష్ణ మోదుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు .



# వ్యవసాయం దండగ కాదు పండుగ

**మధిర, జులై 2 జనంసాక్షి :**



వ్యవసాయం దండగ కాదు పండగ అని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించిందని సైదెల్లిపురం మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మధిర నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర మండలం వంగవీడు గ్రామంలో నిర్మించే జవహర్ ఎత్తిపోతల పథకం 630 కోట్లు కేటాయించారని తెలిపారు. ఈ ప్రాజెక్టు వలన ఎర్రుపాలెం మండలం మారుమూల గ్రామాల వరకు మధిర మండలం చివరి గ్రామం వరకు నీళ్లు వచ్చే విధంగా ఆలోచన చేశారన్నారు. ప్రస్తుతం వ్యవసాయం చేయలేము అని యువత అనుకుంటున్న రోజుల్లో ఈ ప్రాజెక్టు కట్టడం వలన భవిష్యత్తు తరాల వారు కూడా నిత్యం నీళ్లు రావడం వలన వ్యవసాయం దండగ కాదు పండుగ లాగా చేసుకోవచ్చని ఆశ చిగురించింది అన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు మనం ఉన్నా లేకపోయినా చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని,ఈ ప్రాజెక్టు వలన బోర్లు లేకపోయినా చిన్న సన్నకారు రైతులు నిత్యం నీటి అవసరాలను ఉపయోగించుకునే విధంగా ఉంటుం దన్నారు .భవిష్యత్తులో కూడా మల్లు భట్టి విక్రమార్క చరిత్ర అనేది శిల ఫలకాల మీద కాకుండా రైతుల మనసులలో చిరస్థాయి గా ఎల్లపుడు చెరగని ముద్ర వేసుకున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ, రైతుల పార్టీ అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ భట్టి కి రుణపడి ఉంటామని గ్రామాలలో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగ ఉండాలి

### తహసిల్దార్ నారాయణమూర్తి



**పెనుబల్లి, జులై 2(జనంసాక్షి)**
గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెనుబల్లిమండల తాసిల్దార్ నారాయణమూర్తి కోరారు, గత రెండు రోజులుగా వర్షపాతం37.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయిందని వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంతో ఉండాలన్నారు.తడిసిన విద్యుత్ స్తంభాలు, రైతుల కరెంటు మోటార్లు వద్దకు వెళ్లే సమయంలో తగు జాగ్రత్తగా వ్యవహరించాలని, వాగులు, చెరువుల, శిధిలావస్థలో ఉన్న గృహాల వద్దకు వెళ్లకుండా ఉండాలన్నారు, వర్షాల కారణంగా మంచినీరు కలుషితమయ్యే అవకాశం ఉందని శు భ్రపరచిన నీరు తాగి ,సీజన్ వ్యాధులకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



# మృత్యురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

### కర్నె జ్యోతి వీరేశం

**మోత్కూర్ జులై 2 (జనం సాక్షి):**
బుధవారం రోజున దాచారం గ్రామంలో గుండెపోటుతో చనిపోయినటువంటి నడిగొట్టి యాదమ్మ మృతిదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కర్నె జ్యోతి వీరేశం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ. మృత్యురాలి కుటుంబానికి 5000/- వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాచారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సూరారం నవీన్ , గౌరవ అధ్యక్షులు భీమనబోయిన అవిలయ్య , మర్రి లింగయ్య , ననుబోతు నరేందర్ , జాల ప్రసాద్ , జినుకల నిఖిల్ , జినుకల గణేష్ , సాదుల వివేక్ , మాటూరి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం పంపిణీ

**బోనకల్ ,జూలై 2 (జనంసాక్షి):**
బోనకల్ మండల పరిధిలో గల చిన్న బీరవల్లి గ్రామపంచాయతీ నందు యాదాల సుందర్ రావు తండ్రి ఆశీర్వాదం ఇటీవల కాలంలో కాలుకు గాయమై తీవ్ర ఆపరేషన్ జరిగింది గత రాత్రి హార్ట్ స్ట్రోక్ వలన మరణించాడు అతని కుటుంబ సభ్యులను కాంగ్రెస్ గ్రామ కమిటీ ఓదార్చి మాజీ ఎంపీటీసీ సభ్యులు చంద్ర శ్రీలక్ష్మి కిరణ్ సహకారంతో 5000 రూపాయలను ఆర్థిక సహాయం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గత్తం బాలరాజు, గౌరవాధ్యక్షులు చంద్ర వెంకట్రావు, కోశాధికారి మర్సకట్ల సంజీవరావు, సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, సభ్యులు సోమ శాంతయ్య, లింగాల అంజి, ముళ్ళపాటి అబ్రహం,యూత్ సభ్యులు తోటమాల రవి, పాగి కుమార్, గుజ్జు రాజేంద్రప్రసాద్, గుజ్జు సురేష్, మృతుని కుమారులు యాదల రవికుమార్, యాదాల అనిల్ మొదలగు వారు పాల్గొన్నారు

# బోనకల్ మార్కెట్ సబ్ యార్డ్ పరిశీలన

### మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

### మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు

**బోనకల్ ,జూలై 2 (జనంసాక్షి):**



తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు మార్కెట్ యార్డు ను అభివృద్ధి చేయడానికి చైర్మన్ ,పాలకవర్గం అనుమతితో సంబంధిత అధికారులు డీ ఈ ఈ ఎల్లేష్, సెక్రటరీ కె చంద్రశేఖర్ బోనకల్ సబ్ మార్కెట్ యార్డ్ ను పరిశీలించి అంచనాలను తయారు చేయుటకు అధికారులు కొలతలను తీసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలను మరియు యార్డ్ నిర్వాహణ తదితర అంశాలపై చర్చించినారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ నాయకులుతదితరులు, నాయకులు పాల్గొన్నారు.

# కేజీబివి ను సందర్శించిన మండల విద్యాధికారి

దేవరకొండ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను బుధ వారం స్థానిక ఎంఈఓ మాతృనాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నమోదు అయిన పిల్లల సంఖ్య , హాజరు, టీచర్ల హాజరు పరి శీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరిసరాలు పరిశుభ్రంగా వుండే విధంగా చూడాలని సూచించారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనంలో అందించాలని, భోజన ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

జనంసాక్షి @ దేవరకొండ



# విద్యా సంస్థలు కాదు.. వ్యాపార సంస్థలు

## చెప్పుల నుండి పుస్తకాల వరకు అన్నీ అమ్మకాలే

- దృష్టి సారించని విద్యా, సేల్స్ టాక్స్ అధికారులు
- చదువుకోవాలంటే "కొనాల్సిందే"
- కార్పొరేట్ దెబ్బకు వ్యాపారులు విలవిలా




**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఒకప్పుడు విద్యా సంవత్సరం ప్రారంభమైందంటే ఖమ్మంలోని బట్టల షాపులు, చెప్పుల షాపులు, పుస్తకాల షాపులు కళకళలాడేవి.. విద్యార్థులకు అవసరమైన వస్తువులు, పుస్తకాలు కొనుగోలు చేసేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల రాకతో నగరంలోని వాణిజ్యసముదాయాల ప్రాంతాలు, వీధులు కిక్కిరిసిపోయేవి. ఫలితంగా వ్యాపారాలు కళకళలాడటంతో ప్రభుత్వానికి రాబడి బాగా ఉండేది. ఇదంతా గతం. ప్రస్తుత పరిస్థితులు వాటికి పూర్తి భిన్నంగా ఉన్నాయి. విద్యా సంవత్సర ప్రారంభ రోజులను నమ్ముకుని ఉన్న వ్యాపారులు కార్పొరేట్ విద్యా సంస్థల దెబ్బకు వ్యాపారాలు లేక విలవిలాడుతున్నారు.

**వ్యాపార కేంద్రాలుగా విద్యాసంస్థలు**

గతంలో ప్రభుత్వ విద్యా సంస్థలతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నప్పటికీ వీటిలో లాభాపేక్ష అంతగా కనిపించేది కాదు. కేవలం ఫీజుల మీద వచ్చే ఆదాయంతోనే ప్రైవేట్ విద్యాసంస్థలను నిర్వహించేవారు. అయితే ప్రస్తుతం కార్పొరేట్ విద్యా వ్యవస్థ ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పూర్తిగా నాశనం చేసింది. విద్యార్థులకు విద్యను అందించే కేంద్రాలుగా కాకుండా వారిని పీల్చి పిప్పి చేసే వ్యాపార కేంద్రాలుగా విద్యా సంస్థలను ఏర్పాటు చేశారు. ఒక విద్యార్థి విద్యా సంవత్సరం ప్రారంభం నుండి చివరి వరకు అవసరమయ్యే అన్ని రకాల వస్తువులు ఆ విద్యాసంస్థలోనే కొనుగోలు చేయాలి. డ్రస్సులు, బూట్లు, బెల్టు, టై, పుస్తకాలు, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, చాక్ మర, స్కెచ్ పెన్నులు ఇలా ఒకటేమిటి సంవత్సరం మధ్యకాలంలో అవసరమయ్యే వస్తువులు సైతం విద్యా సంవత్సరం ప్రారంభంలో అదేవిధంగా కొనుగోలు చేయాల్సిందే. కచ్చితంగా ఈ నిబంధన ప్రతి విద్యార్థి పాటించాలి. లేకుంటే వారికి స్కూల్లో అడ్మిషన్ ఉండదు. ప్రస్తుత కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు చదువు చెప్పే విధానంపై కంటే కూడా విద్యార్థుల నుండి అందిన కాడికి దోచుకునే మార్గాలపైనే ఎక్కువ దృష్టి సారించారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఒక్కో విద్యాసంస్థ ప్రతి ఏడాది కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తుందంటే వారి దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

**కన్నెత్తి చూడని విద్యా, సేల్స్ టాక్స్ అధికారులు**

ఖమ్మం జిల్లాలో పలు కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల కేంద్రంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు, సేల్స్ టాక్స్ అధికారులు ఆ వైపుగా కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఈ విద్యా వ్యాపారం ఖమ్మం నగరంలో అత్యధికంగా సాగుతోంది. వీటిని నియంత్రించేందుకు ప్రభుత్వం నుండి ఎటువంటి చర్యలు లేవు. ఆ దిశగా ప్రయత్నం చేయాల్సిన టాస్క్ ఫోర్స్ టీం ఏం చేస్తుందో ఎవరికి అంతు పట్టడం లేదు. వీరి నిర్లక్ష్యం ఫలితంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా చిక్కిపోతున్నారు. కొంతమంది ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివించొచ్చు కదా అని ఉచిత సలహాలు ఇస్తున్నారు.

ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివించాలని అడపదడప గ్రామాల్లో తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు కొంతమంది వారి పిల్లలను మాత్రం ఖమ్మం కేంద్రంగా కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదివించడం వాస్తవం. జిల్లాలో విద్యా కేంద్రాల ముసుగులో సాగుతున్న అక్రమ వ్యాపారాలను అరికట్టని పక్షంలో కార్పొరేట్ యాజమాన్యాల ధన దాహానికి విద్యార్థుల తల్లిదండ్రులు బలవుతూనే ఉంటారు. దీనిపై జిల్లా కలెక్టర్, ముగ్గురు మంత్రులు ప్రత్యేక దృష్టి సారించి విద్యా వ్యవస్థను చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారిపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా న్యాయం చేయాలని విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు కోరుతున్నాయి.



# జులై 9న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

**మధిర, జూలై 2 జనంసాక్షి:**
స్థానిక బోడెపూడి భవన్ నందు బుధవారం సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అఖిలపక్ష పార్టీ నాయకులు పాల్గొన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల పేద ప్రజల డిమాండ్లు సాధన కోసం జులై 9న జరుగుతున్న సమ్మెను ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల రమణ గుప్తా సిపిఎం నాయకులు శీలం నరసింహారావు సిపిఐ నాయకులు మందడపు రాణి టిడిపి నాయకులు మల్లాది హనుమంతరావు అఖిలపక్ష పార్టీల వైపు నుండి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్మిక సంఘ లు రైతు సంఘం లు వ్యవసాయ కూలీ సంఘం లు నాయకులు రాజకీయ పార్టీ నాయకులు మందా సైదులు మార్నేడు పుల్లయ్య ఓట్ల కొండలరావు షేక్ రహీం పడకండి మురళి పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు అన్నవరపు సత్యనారాయణ తేలప్రోలు రాధాకృష్ణ బండారు నరసింహారావు చెరుకూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 2టౌన్ ఏరియా కార్యదర్శి గా సాంబ శివారెడ్డి ఎన్నిక




**ఖమ్మం టౌన్ జులై 2 (జనంసాక్షి)**
సిపిఐ 2టౌన్ ఏరియా కార్యదర్శి గా ఏకగ్రీవంగా యానాల సాంబ శివారెడ్డి ని మూడవ సారి ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈరోజు స్థానిక గిరిప్రసాద్ భవన్ లో నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈసమావేశానికి బోడ వీరన్న,sk. సైదా అధ్యక్ష వహించారు. జిల్లా సహాయ కార్యదర్శి దండి. సురేష్ సమక్షంలో జరిగిన ఈ ఎన్నిక పార్టీ నిర్మాణం ప్రజా సమస్యలపై పోరాటాలు పార్టీ విస్తరణకు పనిచేస్తూ వస్తున్నా యానాల సాంబ శివారెడ్డి కి 3వ సారి ఏకగ్రీవంగా ఎంపిక చేయటం జరిగింది. సహాయ కార్యదర్శి గా బోడ. వీరన్న,sk. సైదా ను ఎన్నుకున్నారు. ఈసమావేశం లో నగర కార్యదర్శి sk. జనీమియ, మున్సిపల్ కార్పొరేటర్,BG. క్లైమేట్, మేకల. శ్రీనివాసరావు తదితరులు పాల్గొనారు.

# శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**మధిర, జూలై 2, జనంసాక్షి:**
మధిర పట్టణంలోని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో ASI లచ్చు ఆధ్వర్యం లో సైబర్ నేరాలపై అవగాహన సదస్సును స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ బి. అంజన బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ASI లచ్చు విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియాలో జాగ్రత్తలు, వ్యక్తిగత సమాచార గోప్యత, ఫిషింగ్, మాల్వేర్ దాడులు వంటి అంశాలపై అవగాహన కల్పించడమే కాక సైబర్ నేరగాళ్లు ఉపయోగించే పద్ధతులు, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ఉండటం, బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించడం వంటి వాటిపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను చెప్పారు. ఈ కార్యక్రమంలోపాఠశాల డైరెక్టర్ CH. చందు, B. శ్రీనివాస రావు, పోలీస్ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ రంగాలను ధ్వంసం చేయడమే మోడీ టార్గెట్

**✧పెంచిన రైల్వే ఛార్జీలు తగ్గించాలి - నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, (జనంసాక్షి):** పెంచిన రైల్వే చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద నిరసన తెలియజేసి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ గత 11 సంవత్సరాల కాలంలో లాభాలను ఆర్జించే ప్రభుత్వ రంగ సంస్థలను తన మిత్రులు అంబానీ అదానీ లకు కారుచౌకగా కట్టబెట్టే పనిలో దేశ ప్రధాని బిజీ గా ఉన్నారు అని నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. ఇప్పుడు మోడీ చూపు లక్షల కోట్లు విలువ చేసే రైల్వే ఆస్తులపై పడింది అని, రైల్వే స్టేషన్ లను, ట్రైన్ లను అదానీ కంపెనీ కు ఇస్తున్నారు అని ఆరోపించారు. పేద, మధ్య తరగతి, కుటుంబాలు ఎక్కువగా ప్రయాణించే రైల్వే ఛార్జీలను పెంచి, ప్రయాణికులను ఆర్థికంగా దెబ్బ తీయడమే కాకుండా, వారి ప్రయాణాలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక భారాన్ని మోపిందని అన్నారు. వెంటనే పెంచిన రైల్వే చార్జీలను తగ్గించి ప్రయాణికులపై భారం పడ కుండా చూడాలన్నారు. ఇప్పటికే. పెరిగిపోయిన నిత్యవసర ధరలతో ప్రజలు ఇబ్బంది పడు తుంటే, ఇప్పుడు ప్రతి కిలోమీటర్ పై రైల్వే చార్జీలను పెంచడం, సామాన్య ప్రజలకు ఎంతో భారంగా మారిందని అన్నారు. ప్రయాణికులు వెహికల్స్ పెట్టుకునే రైల్వే పార్కు చార్జీలను కూడా అధికంగా పెంచి, వారి వద్ద నుండి ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తున్నారని, ప్రజలకు ఇబ్బందిగా ఉండే ఇటువంటి అధిక భారాలను ప్రభుత్వం వెంటనే తగ్గించక పోతే రానున్న కాలంలో ప్రజల పక్షాన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు జబ్బార్ , తిరుపతిరావు, నవీన్ రెడ్డి, బి సుదర్శన్, భుక్యా శ్రీనువాసురావు, బి.ఉపేందర్ , నాగులు మీరా, పి. నాగ సులోచన తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు ఇంజక్షన్ ఇచ్చి మహిళపై అత్యాచారం చేసి చంపిన నిందితుని కఠినంగా శిక్షించాలి

**ఐద్వా జిల్లా కార్యదర్శి ప్రభావతి డిమాండ్**



**గుర్రంపోడు జూలై 02 (జనంసాక్షి)**

గుర్రంపోడు మండలం జూనూతల గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళపై అత్యంత దారుణంగా ఆర్ఎంపీ మహేష్ గడ్డి మందు ఇంజక్షన్ ఇచ్చి అత్యాచారం చేసి చంపిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో మహిళలను మాయ మాటలు చెప్పి లొంగదీసుకుని అలుసుగా భావించి అత్యంత దారుణాలకు పాల్పడుతున్న ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎంపి తన అత్తకు వైద్యం చేస్తానని పేరుతో తోడుగా వచ్చిన మహిళలను కారులో ఎక్కించుకొని చంపి సాక్ష్యం లేకుండా ఎక్కడో పడేయాలని క్రిమినల్ మైండ్ తో వ్యవహరించిన మహేష్ ను అత్యంత కఠినంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలల లోపే నిందితునికి కఠిన కారాగార శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మహిళలు వృద్ధులు చిన్నారుల పైన ఇలాంటి అఘాయిత్యా లకు పాల్పడుతున్న సంఘటనలు పెరిగి పోతున్నా యని మద్యం మత్తు పదార్థాలు సేవించడం వలన అనేక దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని అన్నారు. క్రిమినల్ నేరస్తులను గుర్తించి పోలీసులు కఠినంగా శిక్షించాలని వారికి సరియగు కౌన్సిలింగ్ ఇచ్చి మార్పు తీసుకు రావడానికి ప్రయత్నం చేయాలని కోరారు. జ్యోతి కుటుంబాన ఆదుకోవాలని 10 లక్షల పరిహారం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ఏకల్ అభియాన్ జనహిత సంస్థ పాఠశాలను విస్తరింపజేయాలి

**వనం జగదీశ్వర్,జిల్లా అధ్యక్షులు ఏకల్ అభియాన్ అంచల్ సమితి నల్లగొండ**

**దేవరకొండ, జులై 02 (జనంసాక్షి)**

దేవరకొండ లోని ఏకల్ అభియాన్ జిల్లా కార్యాలయంలో బుధవారం నల్గొండ జిల్లా అంచల్ లోని ఆచార్య మతాజీల 2025 జూన్ మాస వర్గ సమావేశం వనం జగదీశ్వర్ జిల్లా అధ్యక్షులు ఏకల్ అభియాన్ అంచల్ సమితి నల్లగొండ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు ముఖ్య అతిథులకు సన్మానం చేశారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ ఆంజనేయులు శ్రీ వెంకటేశ్వర మల్టీస్పెషల్టీ హాస్పిటల్ దేవరకొండ, నామనీ చంద్రశేఖర్ న్యాయవాది దేవరకొండ, రాఘవేంద్ర దక్షిణ భారత్ ఏకల్ గ్రామ సంఘటన నిర్వాహకులు, పంగనూరు లింగయ్య దక్షిణ తెలంగాణ ప్రాథమిక ప్రశిక్షణ ప్రభారి, వనం సుజాత దక్షిణ తెలంగాణ ఉపాధ్యక్షులు మరియు నల్గొండ జిల్లా మహిళా ప్రభారీ, శివ సంభాగ్ అభియాన్ ప్రముఖ్, మరియు శ్రీ వెంకటయ్య సంబాగ్ సాధక్ లు పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో మన యొక్క ఏకల్ అభియాన్ జనహిత సంస్థ మన పాఠశాలను జిల్లాలోని ప్రతి గ్రామ గ్రామాన విస్తరింపజేసి గ్రామాభివృద్ధి, సమాజాభివృద్ధితో పాటు దేశాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు దేశ సంస్కృతి, దేశభక్తి, క్రమశిక్షణ ప్రతి ఒక్కరికి నేర్పాలని, ప్రతి గ్రామంలోని దేవాలయాల్లో భజన కార్యక్రమాలు విస్తృతంగా నడిపించాలని సూచించారు. ఈ సందర్భంగా మార్గదర్శనం చేసినారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ, చందంపేట పి ఏ పల్లి, హాలియా సంచ్ సమితి సంచ్ సమితిల కార్యకర్తలు, 80 పాఠశాలలకు సంబంధించిన ఆచార్య మతాజీలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**హుజూర్ నగర్, జులై 2 (జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారంతో హుజూర్ నగర్ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన గడ్డం వెంకాయమ్మ, రాతి కింది సావిత్రమ్మకు ఇద్దరికీ కలిపి ( 66,000) వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, 14వ వార్డు ఇంచార్జ్ కోలపుడి యోహాన్ చేతులు మీదుగా లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేదవాడికి సీఎం సహాయ నిధి నుంచి చెక్కులు అందిస్తున్నారు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో తీర్చి దిద్దుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పథకం ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆలోచనతో గేమ్ చేంజర్ గా మారిందని ప్రజలం దరూ సంతోషంగా సన్నబియాన్ని తింటున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైస్ ప్రెసిడెంట్ 14వ వార్డు ఇంచార్జ్ కోలపుడి యోహాన్, రాతికింది వెంకన్న, సురభి రంగ, సావిత్రమ్మ, వెంకాయమ్మ పాల్గొన్నారు.

# ఛలో ఈదుముడి కరపత్రాలను ఆవిష్కరణ చేసిన టి ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు

**భువనగిరి టౌన్, జులై 2(జనంసాక్షి)**

మండల కేంద్రంలోని జాతీయ రహదారి భవనంలో కరపత్రాల ఆవిష్కరణ తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం – (%వీజీఖీ%) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ పిలుపుమేరకు ప్రకాశం జిల్లా ఈదుముడి మాదిగల ఆత్మగౌరవం పోరాటానికి 31 ఏళ్ల సందర్భంగా అమరవీరులను స్మరించుకుందాం జరిగే అమరుల సంస్కరణ కార్యక్రమానికి మద్దతు తెలి పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణతెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సుక్క అశోక్, బీబీనగర్ మండలం తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు మంచాల అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు బక్కన్న నరసింహ,జనరల్ సెక్రెటరీ మూర్తిగల శివకుమార్,కార్యదర్శి మీసాల సైదులు తదితరులు పాల్గొన్నారు.





# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంతరెడ్డి సూచించారు. బుధవారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణంలోని 28వ వార్డులో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఇంటిలోని చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. వీధుల్లో సంచరించే కుక్కలకు బెల్టులు వేసి, అవసరమైన టీకాలు వేయించాలన్నారు.వార్డులో మున్సిపాలిటీ సరఫరా చేస్తున్న తాగు నీటిని పరీక్షించి, శుద్ధమైన నీరు అందిస్తున్నట్టు చెప్పారు.నిరుపేద మహిళలకు స్వయం సహాయక సంఘాలపై అవగాహన కల్పించడం జరిగిందని, చిరు వ్యాపారులను గుర్తించి స్ట్రీట్ వెండర్ సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. వ్యాపార సంస్థల నుండి ట్రేడ్ లైసెన్స్ వసూలు చేస్తున్నామని, రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని శిథిలావస్థలో ఉన్న భవనాల యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,మాజీ కౌన్సిలర్ రాపర్తి శ్రీను, మున్సిపల్ డీఈ సత్యరావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, టీఎంసీ శ్వేత, ఆర్ఐలు నాగయ్య,శ్రీను,గౌసుద్దీన్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివప్రసాద్, సయ్యద్ సమ్మి,వార్డు అధికారి నుస్రత్ పాతిమా,హెల్త్ అసిస్టెంట్ వేణు తదితరులు పాల్గొన్నారు.



# జూలై 4న దొడ్డి కొమరయ్య వర్ధంతిని జయప్రదం చేయండి

**బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు..**

నేరేడుచర్ల (జనంసాక్షి) :

తెలంగాణ తొలి అమరజీవి దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం శ్రీకాంతాచారి భవన్ లో నిర్వహించిన ఆ సంఘం ఆఫీస్ బేరర్స్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో ఒరిగిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అని, కొమరయ్య చేసిన ఆత్మ బలి దానంతో తెలంగాణ పోరాటానికి శ్రీకారం చుట్టి నిజాం నవాబును తరిమికొట్టిన చైతన్యాన్ని మరొకసారి నేటితరం మననం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, కీత సైదులు, పరికే భరత్ ,పాల్గొన్నారు

## వాకింగ్ కోసం వెళ్లి అనంత లోకాలకు..

## విద్యుత్ షాకుతో యువకుడు మృతి...

కోదాడ,( జనం సాక్షి):



వాకింగ్ కోసం ఉదయాన్నే వెళ్లి ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ కు గురై యువకుడు మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణంలో ఉత్తమ్ పద్మావతి నగర్ లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల వెనుక నివాసం ఉంటున్న షేక్. సల్మాన్ (23) రోజు మాదిరిగానే బుధవారం ఉదయం సైతం ఉత్తమ్ పద్మావతి నగర్ ఎదురుగా సర్వీస్ రోడ్డు వెంబడి వాకింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పక్కనే ఉన్న ట్రాన్స్ఫారంకు తగలడంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు. మృతుడు పట్టణంలోని రెడీమేడ్ వస్త్ర దుకాణంలో గుమస్తాగా పనిచేస్తున్నారు.ఘటన స్థలానికి చేరుకున్న పట్టణ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**భూదాన్ పోచంపల్లి, జూలై 2(జనం సాక్షి):**
మండల కేంద్రంలో బుధవారం గౌస్ కొండ గ్రామ శాఖ అధ్యక్షులు వంగూరి కొండల్ మాదిగ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి సందెల శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ.. ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించాలని మాదిగలకు, ఉపకులాలకు పిలుపునిచ్చారు. మాదిగలు, మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాముకుంట్ల బసవయ్య, వంగూరి స్వామి, వంగూరి అనిల్, కందుకూరి పరమేష్, కిషన్, నాగరాజు, రమేష్, స్వామి, సుధాకర్, సురేష్, మహేష్, మధు, భాస్కర్, లోకేష్, స్వామి, లింగస్వామి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## తడక రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బోధి ధర్మ యోగ అండ్ అసోసియేషన్

**భూదాన్ పోచంపల్లి, జూలై 2(జనం సాక్షి):**
పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ జన్మదినం సందర్భంగా బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్థ ఉపాధ్యక్షులు చింతల రామకృష్ణ, యోగ శిక్షకురాలు కొయ్యడా సంధ్యా కాశీనాథ్ బుధవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని అర్బన్ బ్యాంక్ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువా తో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతకింది కిరణ్, దోర్నాల రత్నం, కొయ్యడా లింగస్వామి, కేమా విష్ణు మూర్తి, సీత కృష్ణ, సిరిమల్లె పరమేష్, బావండ్ల రాజు పాల్గొన్నారు.





## ప్రభుత్వ విద్యాలయాలలో మౌలిక వసతులు కల్పించాలి

### బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

**దేవరకొండ, జులై 02(జనంసాక్షి)**
ప్రభుత్వ విద్యాలయాలలో మౌలిక వసతులు కల్పించాలని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. బుధవారం బి ఆర్ ఎస్ వి బడిబాట రాష్ట్ర కమిటీ పిలుపు మెరకు బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అధ్వర్యంలో బి ఆర్ ఎస్ వి బడి బాట' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మోడల్ స్కూల్ సందర్శించి విద్యార్థుల సమస్యలు తేలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ బడ్జెట్ ను 15 % పెంచుతామని మేనిఫెస్టో లో చెప్పి ఏడు శాతం కు పరిమితం చేసారని అన్నారు.విద్యా సంవత్సరం మొదలైనా విద్యా శాఖపై ప్రభుత్వం కనీసం సమీక్ష చేయలేదని వాపోయారు. విద్య సమస్యలను పరిష్కరించే వరకు కూడా పోరాటం కొనసాగిస్తామని,తెలంగాణలో విద్యావ్యవస్థను కేసీఆర్ బలోపేతం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్వీ మండల అద్యక్షులు పాత్లవాత్ లక్ష్మణ్, పంది హరికృష్ణ, కావటి వెంకటేష్, మహేష్, హరి, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్ ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని పీడీఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి అన్నారు.బుధవారం ఆ సంఘ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో ఉన్న డిగ్రీ కాలేజీలు బంద్ నిర్వహించి, విద్యార్థులతో కలిసి ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తవుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని కోరారు.విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,డొనేషన్లు తీసుకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్,సంధ్య, మానస, స్వాతి, మహేశ్వరి, లావణ్య, నందిని, ప్రసన్న, యశ్వంత్, మహేష్, నవీన్, వినయ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ ను ఢీకొన్న బైకు యువకుడు మృతి

**కొండమల్లేపల్లి, జులై 2 (జనంసాక్షి):**
డివైడర్ ను ఢీకొని యువకుడు మృతి, మరొకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామానికి చెందిన ఐతరాజు అజయ్ తండ్రి కాశయ్య వయస్సు 22 ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ జీవితం కొనసాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన ఐతరాజు అంజి తండ్రి సత్తయ్య వయసు 25 కొండమల్లేపల్లికి పని నిమిత్తం బైకుపై కొండమల్లేపల్లి వచ్చి పని ముగిన అనంతరం తిరిగి తమ గ్రామానికి వర్షంలో వెళుతుండగా మార్గ మధ్యలో జనప్రియ పెట్రోల్ బంకు వద్దకు చేరుకున్న సమయంలో బైక్ అదుపుతప్పి పక్కనే ఉన్న ఇనుప గ్రిల్స్ ఢీకొట్టగా వెనకాల కూర్చొని ఉన్న ఐతరాజు అజయ్కి తలకి తీవ్రమైన గాయంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బైకు నడుపుతున్న అంజికి కాళ్లకు చేతులకు రక్త గాయాలు అయ్యాయి. ఈ సంఘటనపై మృతుని తల్లి ఐతరాజు అలివేలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపారు.



## ఈనెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### మండల కన్వీనర్ మంచాల మధు

**భూదాన్ పోచంపల్లి, జూలై 2(జనంసాక్షి):**
ఈనెల 9వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. బుధవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో ఇంద్రియాల గ్రామం లో జనరల్ బాడీ సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు అంగన్వాడి ఉద్యోగులకు అనేక సమస్యలు ఉన్నాయని, సమస్యలు పరిష్కరించి కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, పద్మ, మంజుల, సత్తయ్య, వెంకటమ్మ, యాదమ్మ, అగమ్మ,వసంత, పెంటమ్మ పాల్గొన్నారు.

## నీర్నెముల లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రారంభం



**రామన్నపేట, జూలై 2 (జనంసాక్షి):**
నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు మండలంలోని నీర్నెముల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులతో కలిసి ఏఈ సురేష్ బుధవారం ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి నిర్మాణ విధానాన్ని ఏ ఈ లబ్ధిదారులకు వివరించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు నోముల ప్రవీణ్ కుమార్, నోముల ధనలక్ష్మి యాదగిరి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆవుల క్రాంతి,నోముల విష్ణు,సుర్వి అశోక్, గ్రామ నాయకులు ముత్యాల శివ, నోముల స్వామి,నోముల శివ,సుర్వి భాను, నోముల క్రిష్ణ, ఓర్సు తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళనకు దిగిన చిరు వ్యాపారులు

**కోదాడ, ( జనం సాక్షి):**
కోదాడ మున్సిపాలిటీ మరియు, మండపం చుట్టూ ఉన్న చిరు షాపులను తొలగించవద్దని బుధవారం వ్యాపారస్తులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా పలువురు చిరు వ్యాపారస్తులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా చిన్న, చిన్న డబ్బా కోట్లు ఏర్పాటు చేసుకొని కుట్టుమిషన్లు, చిరు వ్యాపారాలు చేసుకుంటూ బ్రతుకుతున్నామని ఇప్పటికిప్పుడు తమన ఖాళీ చేస్తే తాము ఎలా బతకాలని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ రాతపూర్వకంగా నూతనంగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ లో తమకు షాపులు కేటాయిస్తామని హామీ ఇస్తే సహకరించి ఖాళీ చేస్తామన్నారు. లేని పక్షాన బలవంతంగా ఖాళీ చేయించాలని చూస్తే అందరం కలిసి అడ్డుకుంటామన్నారు.





## సీఎంఆర్ఎఫ్ పంపిణి చేసిన ఎంపీ

**కారేపల్లి, జూలై02(జనంసాక్షి) :**
కారేపల్లికి చెందిన ఎల్లంకి మ్యాగీ కుటుంబసభ్యులకు సిఎంఆర్ఎఫ్ క్రింద మంజూరైన చెక్‌ను బుధవారం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి అందశారు. అనారోగ్యంతో ప్రయివేటు వైద్యం చేయించుకున్న ఎల్లంకి మ్యాగీ సిఎంఆర్ఎఫ్ కోసం ఎంపీ రఘురామిరెడ్డి కి దరఖాస్తు చేసుకోగా ఎంపీ సిపార్స్‌తో సీఆర్ఎఫ్ మంజూరైంది. చెక్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, తొగరు శ్రీను, షేక్ మజీద్, బాధితులు ఎల్లంకి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి కళాశాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

### విద్యార్థులతో చర్చించిన అడిషనల్ కలెక్టర్



**కారేపల్లి, జూలై 02 (జనంసాక్షి) :**
కారేపల్లి ప్రభుత్వ కళాశాలను ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ బుధవారం తనిఖీ చేశారు. కళాశాల అ వ ం ́ ణ ం కలియతిరిగారు. కళాశాలలో బోధన తీరుతెన్నులపై విద్యార్థులతో మాట్లాడారు. కళాశాలలో సమస్యలు, మౌళిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోస్ట్‌మెట్రిక్ వసతి గృహంలో ఉంటూ కళాశాలకు వస్తున్న విద్యార్థులను భోజన వసతి, త్రాగునీరు విషయమై అడిగి తెలుసుకున్నారు.కళాశాలలో సింగరేణి సంస్ధ మంజూరు చేసిన నిధులు రూ. 30లక్షలతో జరుగుతున్న మరమ్మతులపై ఆరా తీశారు. కళాశాలకు ఇంటర్ బోర్టు మంజూరుచేసిన రూ. 20.50 లక్షల తో చేపట్టబోయే పనులకు ప్రణాళిక రూపొందించాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. అనంతరం భజ్యాతండా గ్రామపంచాయతీలో పర్యటించి పారిశుధ్యంను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆదనపు కలెక్టర్ వెంట డీఐఈవో రవిబాబు, ఎంపీడీవో జీ.సురేందర్, ఎంపీవో రవీంద్రప్రసాద్, ఎంఈవో దుగ్గిరాల జయరాజు, కళాశల ప్రిన్సిపాల్ విజయకుమారి తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టు తేళ్ల శ్రీనివాస్‌కు పితృవియోగం

### నివాళ్లు ఆర్పించిన జర్నలిస్టులు నాయకులు

**కారేపల్లి, జూలై02(జనంసాక్షి) :**
కారేపల్లికి చెందిన ప్రజాజ్యోతి విలేకరి తేళ్ల శ్రీనివాస్ తండ్రి గేటుకారేపల్లికి చెందిన తేళ్ల వెంకటేశ్వర్లు(93) బుధవారం మృతి చెందారు. కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించటంతో మృతి చెందాడు. ఆయనకు భార్య తేళ్ల రాములమ్మ, ఇద్దరు కుమారులు తేళ్ల శ్రీనివాస్, హెూంగార్డు తేళ్ల వీరనాగేశ్వరరావు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌లు ఫోన్‌లో పరామర్శించారు. తేళ్ల వెంకటేశ్వర్లు మృతదేహాన్ని వైస్‌ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, నాయకులు అజ్మీర వీరన్న, దమ్మాలపాటి ప్రసాద్, కారేపల్లి మండల జర్నలిస్టులు సందర్శించి నివాళ్లు ఆర్పించారు. నివాళ్లుఆర్పించినవారులో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, కోశాధికారి పాలిక శ్రీను, సహాయకార్యదర్శి బానోత్ బాలు, సీనియర్ జర్నలిస్టులు ఏపూరి లక్ష్మినారాయణ, అనంతారపు వెంకటాచారి, పగడాల నాగేశ్వరరావు, ముక్కా వెంకటేశ్వర్లు, సోసైటీ కార్యదర్శి బల్లు హన్మంతరావు తదితరులు ఉన్నారు.



## సింగరేణి తహసీల్దార్ బదిలీ

### డీటీ కృష్ణయ్యకు ఇంచార్జీ బాధ్యతులు



**కారేపల్లి, జూలై02(జనంసాక్షి) :**
సింగరేణి తహసీల్ధార్ సోమనబోయిన సంపత్‌కుమార్ బదిలీ అయ్యారు. 2024 ఫిబ్రవరి 17న సింగరేణి తహసీల్ధార్‌గా బాధ్యతలు చేపట్టిన సంపత్‌కుమార్ సుమారు 17 నెలలు పాటు తహసీల్ధార్‌గా బాధ్యతుల నిర్వహించి సోంత జిల్లా మహబూబాబాద్‌కు బదిలీ అయ్యారు. తహసీల్ధార్ బదిలీ కావటంతో సింగరేణి తహసీల్ధార్‌గా డిప్యూటీ తహసీల్ధార్ కృష్ణయ్య కు ఇంచార్జీ బాధ్యతలు అప్పగించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీస్



**కారేపల్లి, జూలై02(జనంసాక్షి) :**
కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు, మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు కోసం ఈనెల 9న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గంటున్నట్లు కారేపల్లి మండల మధ్యాహ్న భోజన వర్కర్లు బుధవారం సమ్మెనోటీస్ ఇచ్చారు. బుధవారం ఎంఈవో జయరాజును కలిసి 9వ తేదిన సమ్మెలో పాల్గంటున్నామని తెలియజేశారు. ఈసందర్బంగా సీఐటీయు మండలకన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ స్కీమ్ వర్కర్లతో కేంద్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తూ కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించటం లేదన్నారు. కార్మికల హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్‌ల పేరుతో పని గంటలు పెంచే విధానాలను తీసుకవస్తుందన్నారు. కేంద్ర విధానాలపై కార్మికులు గట్టి వ్యతికతను తెలియజేయటానికి ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్‌నాయకురాలు మంగతాయి, విక్టోరియ, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వితరణ

**కారేపల్లి, జూలై 02 (జనంసాక్షి) :**
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉసిరికాయలపల్లి సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి అమీర్ కుటుంబానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ 50కేజీల బియ్యంను వితరణ చేశారు. మాజీ ఎమ్మెల్యే అందించిన బియ్యం ను నాయకులు అమీర్ కుటుంబానికి గురువారం అందజేశారు. ఫోన్‌లో అమీర్ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు అజ్మీర వీరన్న, కాంగ్రెస్ నాయకులు బడ సెట్రాం, సీపీఐ మండల కార్యదర్శి బోళ్ళ రామస్వామి, మాజీ ఎంపీటీసీ వేల్పుల ధనరాజ్, నాయకులు చెరుకూరి నర్సయ్య, రెడ్డబోయిన రవి, ఎండి రియాజ్, అమఅ, లావుడియా కిషన్, నూకల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిజామ్ కుటుంబానికి పరామర్శ

### నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి



**హుజూర్ నగర్ రూరల్, జూలై 2 (జనం సాక్షి):**
గుండెపోటుతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నిజాముద్దీన్ కుటుంబ సభ్యులను పరామర్శించడానికి బుధవారం లింగగిరి గ్రామానికి వచ్చి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మంత్రి ఉత్తమ్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ , నేను మీ కుటుంబా నికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. నిజాముద్దీన్ మృతితో ఈ ప్రాంత వాసులకు, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆయన లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. పరామర్శించిన వారిలో సాముల శివారెడ్డి, చక్రాల వీరారెడ్డి, అరుణ్ కుమార్ దేశ్ముఖ్, దొంగరి వెంకటేశ్వర్లు, ఎండి.అజీజ్ పాషా,కట్టా గోపాలరావు, దొంగరి సత్యనారాయణ, సమ్మెట సుబ్బరాజు, మంజు నాయక్, గంజి శివ,కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం పుస్తక ఆవిష్కరణ

### ప్రతి ఒక్కరికి రాజ్యాంగం పట్ల అవగాహన అవసరం

### తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్






**భూదాన్ పోచంపల్లి, జూలై 2(జనంసాక్షి):**
భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి రియాజ్ అన్నారు. బుధవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రానికి చెందిన తడక యాదగిరి సంకలనం చేసిన భారత రాజ్యాంగ పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం ఎండి రియాజ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మొత్తం 30 వేల గ్రంథాలయాలు ఉన్నాయని, అందులో తెలంగాణ రాష్ట్రంలోనే 600 గ్రంథాలయాలు ఉన్నాయని, ప్రతి గ్రంథాలయంలో ఈ పుస్తకాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి 75 సంవత్సరాలు గడుస్తుందని, దేశ పాలన మొత్తం రాజ్యాగంతోనే నడుస్తుందని, దీనితోనే సమాన న్యాయం జరుగుతుందన్నారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకునేందుకు, చైతన్యపరిచేందుకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సరిపడ పుస్తకాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత నాయకులు తడక వెంకటేష్, పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్, సీఈవో సీత శ్రీనివాస్ ,వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు ఏలే హరి శంకర్, కొండమడుగు ఎల్ల స్వామి, రాపోలు వేణు, మక్తాల నరసింహ, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, భోగ విష్ణు, గునిగంటి రమేష్, గునిగంటి వెంకటేష్ గౌడ్, చింతకింది రమేష్, అంకం పాండు, మెరుగు శశికళ తదితరులు పాల్గొన్నారు.